# గజేంద్రుని వాహనం (ఐరావతం)పై భక్తులకు దర్శనమిచ్చిన ఖాద్రీశుడు





**కదిరి టౌన్, మార్చి 12 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీ మత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదేవి భూదేవి సమేతుడుఐన ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం యాగశాలలో స్వామివారి నిత్య కైంకర్యములు, మహానివేదన, కుంకుమార్చన, మహా నైవేద్యం, ముగించుకున్న అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన వసంత వల్లభున్ని ఆలయ పాలక మండలి చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, ఇఒ పట్టెం గురుప్రసాద్, ప్రధాన అర్చకులు నరసింహ ఆచార్యులు, పార్థసారధి ఆచార్యులు, అంజనా చార్యులు, కుమారస్వామి తదితరులు స్వామివారిని గజవాహనంపై ఆశీనులను చేశారు. ఈ గజవాహనం విశిష్టత గురించి పురాణాల వర్ణన ప్రకారం గజేంద్రుడు కొలనులో స్నానం ఆచరిస్తున్న సందర్భంలో మొసలి గజేంద్రుని కాలు పట్టుకుంది. ఈ సందర్భంలో ఎన్నో వందల సంవత్సరాలు భీకర పోరాటం చేసిన అనంతరం గజేంద్రుడు శ్రీ మహా విష్ణువును వేడుకున్న తరుణంలో అలా వైకుంత పురంలో ఆమూల సౌధంబులో దాపులన్ శ్రీ మహాలక్ష్మి సరస సల్లాపాల్లో మునిగి తేలుతున్న శ్రీహరిని ఎంతో దీనాతి ధీనంగా ప్రార్థించినట్లు పురాన గాధలు వివరిస్తున్నాయి. ఈ తరుణంలో శ్రీ మహావిష్ణువు గజేంద్రుడు మొర ఆలకిస్తూ ఉన్న ఫలంగా లక్ష్మీదేవి కొంగుతో సహా అక్కడికి వచ్చి కొలనులో గేంద్రుని కాలు పట్టుకున్న మొసలి శిరస్సును తన సుదర్శన చక్రమంతో ఖండించి గజేంద్రునికి విముక్తి కల్పించాడు. మరోవైపు సాక్షాత్తు శ్రీ మహా విష్ణువుకు బ్రహ్మోత్సవలలో భాగంగా అనాదిగా దేవతల రాజు దేవేంద్రుడు తన ఐరా వతాన్ని (తెల్లటి ఏనుగు)ను పంపుతూ బ్రహ్మోత్సవాలలో తనవంతు పాత్ర పోషిస్తున్నట్లు పురాన గాధలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా ఖాద్రీషుడు గజేంద్ర వాహనంపై తిరుమాడ వీదుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఎక్కడ చూసినా గజవాహనం, నేడు (సోమవారం) జరిగే తిరునాళ్లకు లక్షలాది భక్తులతో కిటకిటలాడుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమేష్, రాజారెడ్డి, భరత్, రాజేష్, పలువురు హాజరయ్యారు.


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 13 మార్చి 2023 పేజీలు : 04


# ఓటేయాలంటే గుర్తింపు కార్డు ఉండాల్సిందే

**- సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ కేంద్రానికి వచ్చిన వారికి ఓటు వేసే అవకాశం**

**- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**





పోలింగ్ కేంద్రాల సామాగ్రిని అందజేస్తున్న, పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి





**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో**

నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలంటే ఓటర్లు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డు తీసుకుని సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. ఆదివారం జెఎన్‌టియులో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 16రూట్లలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కోసం 84 కేంద్రాలు, ఉపాధ్యాయ ఎ మ్మెల్సీ పోలింగ్ కోసం 33 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 61 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీస్ బలగాలను అందుబాటులో ఉంచామన్నారు. పెద్ద సంఖ్యలో ఉన్న గ్రాడ్యుయేట్ల ఓటర్ల పోలింగ్ నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు కంపార్ట్ మెంట్లలో ఏక కాలంలో ప్రాధాన్యతలు ఇచ్చే అవకాశం కల్పించామన్నారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ.. ముందు రోజు సాయంత్రంలోగా సంబంధిత పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని, ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డిఓ మధుసూధన్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పర్యటక అధికారి నాగేశ్వరరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజురావు పాల్గొన్నారు.

# అందరి మదిలో రూపాయి డాక్టరే

## -యు.టి.ఎఫ్. మద్దతు కూడా రూపాయి డాక్టరు చామలకే

**-ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఆయనవైపే**

**-గెలుపుకు బాట వేస్తున్న కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆయన చేసిన సేవలు**



రూపాయి డాక్టర్

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న రూపాయి డాక్టరు చామల అనీల్ వెంకటప్రసాద్‌రెడ్డి విజయం ఖాయమని స్పష్టమౌతోంది. పశ్చిమ రాయలసీమలో ఏనోట విన్నా ఆయన సామాన్యులకు చేసిన సేవల గూర్చే చర్చించుకోవడం ఇందుకు బాలాన్ని చేకూరుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఆయనకే తమ ఓటని బహిరంగంగా చెబుతున్నారు. దీనికి తోడు యుటీఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) మద్దతు సైతం డాక్టర్ చామలకే ఉండటంతో ఆయన గెలువు నల్లేరు మీద నడకేనన్న వాదన బలంగా వినిపిస్తోంది. కరోనా విపత్కర సమయంలో ఆయన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచి అందించిన సేవలను కీర్తిస్తున్నారు. కోట్ల రూపాయల జీతం, విలాసవంతమైన జీవిత , ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాతమ్మకమైన ఐక్యరాజ్యసమితి, మసాచుసెట్స్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లాంటి సంస్థల నుంచి అవార్డులు, బిల్ క్లింటన్, ఇంద్రానూయి, రవూఫ్‌రీఫ్, ఎంఐటీ డైరెక్టర్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులతో పరిచయాలు ఉండి కూడా ఆయన కన్నతల్లి లాంటి స్వదేశం మీద మక్కువతో ఇక్కడికి వచ్చి పేదలకు సేవ చేయడం సామాన్యమైన విషయం కాదని అంటున్నారు. ఎదిగినకొద్దీ ఒదిగి ఉండాలని నమ్మే వ్యక్తి ఆయనని చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై దీక్షలు, ధర్నాలు చేస్తూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగా పోరాటాలు సాగిస్తున్నారంటు న్నారు. కొందరు డబ్బు, అధికార బలంతో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా రూపాయి డాక్టరు చామల అలీల్ వెంకట ప్రసాద్‌రెడ్డి గెలుపును అడ్డుకోలేరని చెబుతున్నారు.

# దేశానికే ఆదర్శం.. సీఎం జగన్ పాలన

**- వైఎస్ఆర్ అడుగు జాడల్లో సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు**

**- వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే అనంత**



వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త**

దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతోందని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలను జిల్లా వైకాపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర రజకాభివృద్ది సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, ఆర్టీసి రీజనల్ చైర్మన్ మంజుళ, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మహానేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మహా నేత

మిగతా 3లో...

# శాసన మండలి ఎన్నికలకు సర్వం సిద్ధం

**- ఎలాంటి లోట్లు పాట్లు లేకుండా పోలింగ్ నిర్వహించాలి**

**-ఓటర్లు కంట్రోల్ రూమ్‌ను సద్వినియోగం చేసుకోండి**

**-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**



పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో వివరాలు ఆరాతీస్తున్న జిల్లా కలెక్టర్

**శ్రీసత్యసాయి జిల్లా, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధి:**

పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి శివార్లలో ఉన్న చిన్నపల్లి జడ్పి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలసంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, ఇతర సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా పని చేసి ఎలాంటి లోటు పాట్లు లేకుండా పోలింగ్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్నిరకాల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి నిఘా నీడలో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీడియో చిత్రీకరణ, వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ఓటు హక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, జిల్లాలో 11 రూట్లకు 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, పట్టభద్రులకు సంబంధించి 43,310 మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకు సంబంధించి 3,348 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 54 పట్టభద్రుల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో 20 సాధారణ, 18 సమస్యాత్మక, 16 అత్యంత సమస్యాత్మక కేంద్రాలు, 32 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాల్లో 13 సాదారణ, 11 సమస్యాత్మక, 8 అత్యంత సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయన్నారు. ఉపధ్యాయ ఎన్నికలకు 46 మంది ప్రిసైడింగ్ అధికారులు, 47 మంది ప్రిసైడింగ్ అధికారులు-1లను ఏర్పాటు చేశామని, పట్టభద్రుల ఎన్నికలకు 67 ప్రిసైడింగ్, 60 మంది ప్రిసైడింగ్-1 అధికారులను, 108 మంది అబ్జర్వర్లను ఏర్పాటు



బిగ్ బ్యాలెట్ బాక్సులను పరిశీలిస్తున్న కలెక్టర్

చేయడం జరిగిందన్నారు. పట్టబద్రులకు 198 బిగ్ బ్యాలెట్ బాక్సులు, ఉపాధ్యాయ ఎన్నికలకు 37 బిగ్ బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, సంయుక్తకలెక్టర్ టిఎస్.చేతన్‌లు కూడా ఎన్నికల సామాగ్రి తరలింపు ప్రక్రియను పరిశీలించారు. అంతకుముందు డిఆర్ఓ కొండయ్యపోలింగ్ కేంద్రంలో ఓటింగ్ విధానం గురించి డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, పుట్టపర్తి డిఎస్‌పి డా.యశ్వంత్, ఆర్‌డిఒ భాగ్యరేఖ, డిఇఒ మీనాక్షి, తహాశీల్దార్ నవీన్, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరియల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాంద్, డిప్యూటీ తహశీల్దార్‌లు మైనుద్దీన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**కంట్రోల్ రూం ఏర్పాటు**

13వ తేదీ సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. కంట్రోల్ రూం మొబైల్ నెంబర్ 9154968576కి ఓటర్లు కాల్ చేసి ఏ ఫిర్యాదులు ఉన్నా తెలియపరచవచ్చన్నారు. ఫోన్ చేసిన ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యపరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున ఓటర్లు కంట్రోల్ రూంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, వీడియో గ్రఫీ పరిశీలన**

శాసనమండలి ఎన్నికల నేపత్యంలో ఏర్పాటు చేసిన 86



పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, వీడియో గ్రఫీ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పరిశీలించారు. ఆదివారం పుట్టపర్తిలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లాలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ తీసేందుకు కెమెరాలు సరైన స్థలంలో ఏర్పాటు చేశారా? లేదా? అనేది పరిశీలించి సరిగా కనిపించని చోట సరైన స్థలంలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండి పోలింగ్ సరళిని వెబ్ క్యాస్టింగ్, వీడియో గ్రఫి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పోలీసు అధికారులకు ఎస్పీ సూచనలు సలహాలు

**- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి**



**అనంతపురం క్రైం, మార్చి 12 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో నేడు (సోమవారం) పోలింగ్‌బందోబస్తుకు వెళ్లే అధికారులు, సిబ్బందికి జిల్లాఎస్పీ డాక్టర్‌పక్కీరప్ప సూచనలు సలహాలు అందజేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా జిల్లాయంత్రాంగంతో కలసి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. డిఎస్పీల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు నిర్వహించా లన్నారు. బందోబస్తుకు వెళ్లే సిబ్బందికి ఏమి చేయాలో, ఏమి చేయకూడదో అధికారులు ముందే దిశా నిర్దేశం చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లకు నియమిం చిన సిబ్బంది ఇతర శాఖల సిబ్బందితో పాటు పోలింగ్ స్టేషన్ వద్దనే ఉండాలి. రాజకీయ నాయకులకు సంబంధించిన బిల్డింగ్స్, స్థలములలో వసతి కల్పించ రాదు. పోలింగ్ సామాగ్రిని పోలింగ్ సిబ్బందితోపాటు అక్కడ డ్యూటీలో ఉన్న పోలింగ్ సిబ్బంది కూడా భద్రముగా చూసుకోవాలి, పోలింగ్ రోజైనా 13న ఉదయం 5:30 గంటలకుఎవరికీ కేటాయించిన డ్యూటీలో వారుండాలి, ఉన్న చోటుకే టిఫిన్, మధ్యహ్న భోజనం సరఫరా అవుతుంది. పోలింగ్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసుకుని మండే స్వభావం ఉన్న పదార్థాలు, వస్తువులు లేకుండా చూసుకోవాలి. పోలింగ్ స్టేషన్‌కు 100/200 మీటర్ల పరిధి హద్దులు ఏర్పాటు చేసుకోవాలి, నిర్దేశించుకున్న హద్దుకు లోపల ఎలాంటి చీటీలు, గుర్తులు ఉండకూడదు, ప్రచారం చేయరాదు, అర్హత ఉన్న పోలింగ్ ఏజెం ట్లను మాత్రమే లోపలికి పంపాలి, గన్‌మేన్లను పోలింగ్ స్టేషన్ లోపలికి పంపరాదు. పోలీస్‌లు వెళ్లకూడదు, పోలింగ్ స్టేషన్‌లోపల ఎవరు మొబైల్ ఫోన్ వాడకూడదు. (ప్రిసైడింగ్ ఆఫీసర్ మినహా), పోలింగ్ స్టేషన్ లోపలికి అనుమతి లేని వ్యక్తులను పంపరాదు, పోలింగ్ స్టేషణ్ వద్ద ఎవర్నీ కూర్చో నివ్వరాదు, తిరగనివ్వరాదు. పోలింగ్ బూత్ వద్ద క్యూ మెంటేన్ చేయడం, ఓటరు తెచ్చిన కార్డును పరిశీలించడం, రౌడీ షీటర్, ట్రబుల్ మంగర్స్ తచ్చాడు తున్న యెడల వారిని హెచ్చరిచి అక్కడి నుంచి పంపి వేయాలి. ఓటరు లోపలికి వెళ్లే ముందు అతని వద్ద ఓటరు స్లిప్, ఐడి కార్డు తప్ప, సెల్ ఫోన్, అగ్గిపెట్టె, వాటర్ బాటిళ్లు, పెన్నులు, తదితరాలు అనుమతించరాదు. పోలింగ్ స్టేషన్ వద్ద బందోబస్తులో ఉన్న సిబ్బంది ప్రిసైడింగ్ అధికారి (పిఒ) ఉత్తర్వుల మేరకు నడుచుకోవాలి, పోలింగ్ రోజు 100 మీటర్ల పరిధలో ఎలాంటి గుంపులు, సమూహాలు ఉండకూడదు. సెక్షన్ 144సిఆర్.పి.సి అండ్ 30 పోలిస్ యాక్ట్ అమలులో ఉండేటట్లుచూసుకోవాలని ఎస్పీ వివరించారు.

# మోసపూరిత ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

**- దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్న వైసీపీ - ఎమ్మెల్సీ ఎన్నికలే వైకాపా పతనానికి నాంది**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, టిడిపి నేత బికె పార్థసారధి

**పెనుకొండ, మార్చి 12 ప్రభాతవార్త**

మోసపూరిత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధితో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్షాలను లేకుండా చేయాలని జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి తగిన

మిగతా 3లో...

# నోటుకు ఓటా..మనసుకు చోటా..!

**- పట్టభద్రులూ..ఉపాధ్యాయులూ చేయి చాస్తున్న వైనం..!**

**- అంతర్జాల సందేశాలకు లైక్‌లు కొట్టడంతోనే సరి..!**

**- ఆచరణలో షరా'మామూలే' మరి..!**




**తాడిపత్రి,మార్చి12, ప్రభాతవార్త**

ఓటు హక్కు మీద..ఓటరు బాధ్యత మీద..ప్రజాస్వామ్యం మీద..అంతర్జాలంలో..సామాజిక మాధ్యమాల్లో మంచి సందేశాలొస్తే లైక్‌లు, షేర్‌లు పెంచేసే మేధావులే ఆచరణకొచ్చే సమయానికి అడ్డదారులు వెతుక్కోవడం విచారకరమని పలువురు ప్రజాస్వామ్యవాదులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి ఎన్నికల సందర్భంగా కొందరు పట్టభద్రులు,ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ మనస్సాక్షిని వదిలేసి మనీకే ప్రాధాన్యతనిస్తుండటం పట్ల సామాన్యులు చులకనగా మాట్లాడుకుంటున్నారు. జనం మారరు..ప్రజాస్వామ్యం మారదు అంటూ మాటల్లో మాత్రమే తీవ్ర ఆవేదన వ్యక్తం చేసే చదువుకున్న మేధావులు తమ దాకా వచ్చే సరికి సామాన్యుల సరసన చేరుతుండటం గమనార్హం.

**పట్టభద్రులకు రూ. వెయ్యి..**

**పథ నిర్దేశకులకు రూ. 5 వేలు..!**

విశ్వవిద్యాలయాల నుంచి పట్టా చేతపట్టుకొని బయటికి వచ్చే పట్టభద్రులు సమాజంలోని కుల్లును చూసి ఏవగించుకుంటూ..ప్రజాస్వామ్య పోకడలపై ఆవేదనాభరిత వ్యాఖానాలు చేస్తుంటారు. వీరిలో చాలా మంది ఆ తర్వాత అందులో భాగస్వాములుగా మారిపోవడం పరిపాటిగా మారింది.ఇక సమాజ నిర్మాతలుగా..ఉత్తమ పౌరుల మార్గదర్శకులుగా సమాజంలో గౌరవ స్థానం ఉన్న కొందరు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా మాటకు కాకుండా



ఎన్నికల విధులకు హాజరైన అధికారులు, పోలీసులు

నోటుకే ప్రాధాన్యతనిస్తుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. పట్టభద్రులకు రూ. వెయ్యి, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు రూ. 5 వేలు చొప్పున వెచ్చించి ఓట్లు కొనుగోలు చేస్తున్న రాజకీయ నాయకుల పిలుపు కోసం అర్రులు చాస్తుండటం, ఆరా తీస్తుండటం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**:పంపిణీలో పదనిసలు..!**

యాడికి మండలంలోని 1,079 మంది పట్టభద్రులు, 48 మంది ఉపాధ్యాయ

మిగతా 3లో...

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఉన్నంత హనుమంతరాయ చౌదరి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సీనియర్ నాయకులు అర్జీ శివశంకర్, కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, డీఎస్ మూర్తి, మాజీ కన్వీనర్ డికె రామాంజినేయులు, గొర్ల గోవిందు, ముదిగల్లు ఉటెంకి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై పోలీసులకు సూచనలు



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ బి.శ్రీనివాసులు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త

నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డిఎస్పీ బి.శ్రీనివాసులు దూటీ అలర్ట్ చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం టౌన్, పోలీస్‌స్టేషన్, సర్కిల్ పరిధిలోని మెస్ అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించి సూచనలు, సలహాలు అందజేశారు.



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న బోయ తిప్పేస్వామి

## వివాహ వేడుకల్లో బోయ తిప్పేస్వామి

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త

పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో జరిగిన బోయ నాగరాజు కుమార్తె వివాహ వేడుకల్లో బోయ తిప్పేస్వామి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగాయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలో వర్దిల్లాలని దీవించారు.

## కళ్యాణానికి హాజరైన ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

మున్సిపాలిటీ పరిధిలోని పార్వతి నగర్‌కు చెందిన ఆర్‌టిడి ఎమ్మార్వో ముమ్మనీడి తిమ్మప్ప సావిత్రమ్మ ఆహ్వానం మేరకు కుమారుడు నితీష్ కృష్ణ చౌదరి వెడ్స్ పల్లవి వివాహ వేడుకల్లో కళ్యాణదుర్గం శ్రీనివాస కళ్యాణ మండపంలో పాల్గొని నూతన వధువరులను టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరిన అధికారులు



జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చేరుకున్న ఎన్నికల అధికారులు

బొమ్మనహాళ్, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నేడు (సోమవారం) నిర్వహించనున్న ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి ఎన్నికల ప్రిసెడింగ్ అధికారులు ఆదివారం సాయంత్రం 6 గంటలకు చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆరు మంది అధికారులు ఎన్నికల మెటీరియల్‌తో చేరినట్లు సమాచారం. అభ్యర్థులు, ఏజెట్లు, ఏజెంట్ల ఫారాలకు సంబంధించి ఆయా పార్టీల నాయకులు, అధికారులను సంప్రదించి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తహశీల్దారు శ్రీనివాసులు, ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

**లేపాక్షి, మార్చి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రం లేపాక్షిలో వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ సూచనల మేరకు మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ దేశచరిత్రలో మన రాష్ట్రంలో ఏ పార్టీ కూడా చేయలేని సాహసం చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తూ ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో వైసిపి ఆవిర్భవించి నేటికి 13వ సంవత్సరాలైందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచు ఆదినారాయణ, వైస్‌ఎంపిపిలు అంజినరెడ్డి, లీలావతి, సర్పంచుల సంఘం అధ్యక్షులు అశ్వర్థనారాయణ, సర్పంచులు నిర్మల, వేణుగోపాల్‌రెడ్డి, కోడిపల్లి మంజునాథ్, వసుంధర ప్రభాకర్, మాజీ సర్పంచులు ప్రభాకర్‌గౌడ్, నాయనపల్లి తిప్పన్న, ఎంపిటిసిలు భాగ్యమ్మ చంద్రప్రసాద్, మంజునాథ్, సీనియర్ నాయకులు శంకరప్ప, రవీంద్రారెడ్డి, నాగేపల్లి శంకర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సిరివరం జయరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తిప్పన్న, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, రామాంజినేయులు, మోహన్, ఈశ్వర్, కోడిపల్లి లక్ష్మినారాయణరెడ్డి, నాగభూషణం, లేపాక్షి సచివాలయం కన్వీనర్‌లు సయ్యద్‌నిషార్, డీలర్ నరస, జగన్నాథ్‌రెడ్డి, రాజు, వాల్మీకి, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

# వైభవంగా గద్దెరాల మారెమ్మదేవి రథోత్సవం

### - అమ్మవారికి వెండికవచమును వితరణగా భక్తాదులు





అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంఎల్‌ఏ వై.వెంకటరామిరెడ్డి, రథోత్సవములో పాల్గొన్న ఎంఎల్‌ఏ వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు మార్చి 12 ప్రభాతవార్త

పట్టణంలోని కథలగేరివీధిలో వెలసిన గద్దెరాల మారెమ్మదేవి రథోత్సవం ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మ కర్తల మండలి పర్యవేక్షణలో ఆలయపూజారులు ఉదయం ఆలయంలో అమ్మవారికి విశేషంగా అభిషేకాలతో పాటు ప్రత్యేక పుష్పాలంకరణ గావిం చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రం రథోవాన్ని పురస్కరించుకొని వారుఅమ్మవారిఉత్సవ విగ్రహం కు ప్రత్యేకపూజలను నిర్వహించిరథములో అమ్మ వారి విగ్రహమును ఉపస్థితింపజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ వై.వెంకటరామిరెడ్డి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రథోత్సవమును ప్రారంభించారు. అలాగేమాజీ ఎంఎల్ఏ ఆర్.జితేంద్రగౌడ్ ఆలస్యంగా రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కౌన్సిలర్ వెంకటేష్, చిన్న మారెన్న, లింగన్న, మోతి ఆంజనేయులు, రుద్రాక్షల పెద్దవెంకటేష్, పుల్లన్న, యల్లప్ప, మహేష్, గిడ్డయ్య, రామలింగ తదితరసభ్యులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తాదులు తరలివచ్చారు. పలువురు భక్తాదులు అమ్మ వారికి వెండి కవచమును కానుక సమర్పించుకొని వారి మొక్కులను తీర్చుకొన్నారు. గుంతకల్లు డిఎస్పీ యు.నరసింగప్ప ఆదేశాల మేరకు టూటౌన్ సిఐ గణేష్ పర్యవేక్షణలో పోలీసులు గట్టి బంధోబస్తును చేపట్టారు.



← అమ్మవారి మూలవిరాట్‌కు పూజలు నిర్వహించిన దృశ్యం

## కాలుష్యానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

హిందూపురం, మార్చి 12 ప్రభాతవార్త

పట్టణంలోని 13వవార్డు ఆటోనగర్‌కు చెందిన ఓ వ్యక్తి పాత టైర్లు కాలుస్తూ ఇతర వ్యర్థాలకు నిప్పుపెట్టి కాలుష్యాన్ని వెదజల్లుతూ ప్రజలు అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్నాడన్న ఫిర్యాదుపై స్థానిక టూటౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. కార్ల వర్క్‌షాపుకు చెందిన యజమాని కాలుష్యానికి కారణమైనందున తగు చర్యలు తీసుకోవాలని ఆ వార్డు శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శి, స్థానిక ప్రజలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో కమీషనర్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దీనిపై సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంబంధిత కారకునిపై కేసు నమోదు, కోర్టులో హాజరుపర్చడం జరుగుతుందని వివరించారు.

## ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు సిద్ధం



పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

లేపాక్షి, మార్చి 12 ప్రభాతవార్త

పశ్చిమరాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు సోమవారం జరగనున్న నేపథ్యంలో లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు ఆదివారం అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేశారు. 212 పోలింగ్ బూతులో పట్టభద్రులు, 100 పోలింగ్ బూతులో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తహశీల్దార్ బాబు పేర్కొన్నారు. 566 మంది పట్టభద్రులు, 35 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకుంటారని వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్యకేంద్రం, తాగునీటి సౌకర్యం, హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.

## సంచార జాతుల ప్రజలు సంఘటితమై హక్కులు సాధించాలి

### - వాల్మీకి గురుపీఠం పీఠాధిపతి శ్రీ ప్రసన్నానందపురి స్వామిజీ



సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న వాల్మీకి గురుపీఠం పీఠాధిపతి శ్రీప్రసన్నానందపురి స్వామిజీ

**బళ్లారి, మార్చి12, ప్రభాతవార్త ;** జీవనం కోసం ఊరు విడిచి ఊరు వెళ్లి తమ కష్టంతో బతుకు సాగిస్తున్న సంచార జాతులకు చెందిన ప్రజలు సంఘటితం కావాలని శైక్షణికంగా, రాజకీయంగా ముందుకు రావాలని మహర్షి వాల్మీకి మహాసంస్థానం గురుపీఠం జగద్గురు శ్రీ ప్రసన్నానందపురి స్వామిజీ పిలుపునిచ్చారు. నగరంలోని గాంధీభవన్‌లో కర్ణాటక రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంచార జాతుల మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐక్యతా సమావేశం, జిల్లా సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సాన్నిధ్యం వహించి శ్రీ ప్రసన్నానందస్వామిజీ మాట్లాడారు. సంచారజాతుల ప్రజలు సంచారులుగానే ఉండకూడదు, సామాజికంగా, వెనకబడి ఉన్నారు, ఇకనైనా మేల్కొని సామాజికంగా అభివృద్ధి చెందాలని, విద్య నుంచి వంచితులై భిక్షాటన చేసుకుని జీవనం సాగిస్తున్న కొందరు ప్రజలు దానిని మానుకొని జనజీవన స్రవంతిలో వ్యాపారాలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు సంచారజాతుల ప్రజలు కూడా కలిసిమెలిసి తమ హక్కులు సాధించుకోవాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాల మేరకు విద్య, రాజకీయం, ఉపాధి రంగాల్లో రాణించాలని పోరాటం ద్వారా తమ హక్కులు పొందాలని చెప్పారు. సంచారజాతుల మహాసభ రాష్ట్ర కార్యాధ్యక్షుడు వై.శివకుమార్ మాట్లాడుతూ తమ సంఘాన్ని అట్టడుగు స్థాయి నుంచి సంఘటితం చేసుకుని సంచారజాతుల్లో ఉన్న అన్ని కులాలను, ఉప కులాలను ఒకటిగా చేర్చి తమ సమాజం ప్రజలను సమాజం ముఖ్యవాహినిలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రభుత్వపు సౌలభ్యాల నుంచి వంచితులైన తమ ప్రజలకు సౌలభ్యాలు కల్పించే నేపథ్యంలో దశలవారీగా పోరాటం చేపడతామని, తమ హక్కులు సాధించుకుంటామని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బేడ, బుడగజంగమ క్షేమాభివృద్ధి సంఘం రాష్ట్రాధ్యక్షుడు సన్నమారెప్ప, ఎస్సీ, ఎస్టీ సంచార గిరిజన రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శి సి.కె.మంజునాథ్, హేళవ సమాజం రాష్ట్ర నాయకుడు సునీల్, అకిలభారత గిరిజన మహాసభ అధ్యక్షుడు లోహితాక్ష, సన్నఅజ్జయ్య, కర్ణాటక వాల్మీకి నాయకుల మహాసభ అధ్యక్షులు డి.ఎర్రిస్వామి, వీరేష్ తదితర నాయకులు, సంఘాల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## హాస్టల్ మెనూ పాటించని వార్డున్లపై చర్యలు తీసుకోవాలి

### -ఎస్ఎఫ్ఐ డిమాండ్





ఎస్ఎఫ్ఐ నాయకులు దృశ్యం

అమరాపురం, మార్చి 12 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని వసతి గృహాల్లో సంబంధిత హాస్టల్ వార్డున్లు విద్యార్థులకు అందించే ఆహార మోనును పాటించడలేదని.. ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వార్డులను విద్యార్థులకు సక్రమంగా అందిందలేని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులను గేటులోప బందించి తాళలంవేసుకుని పోతున్నారని ఆ సమయంలో సంబంధిత వర్కర్లు లేకుండా పోతే విద్యార్థులకు అనారోగ్యాలకు గురి అయితే బయటకు ఏలా వెళ్తారని వారు పేర్కొన్నారు. మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు అందించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరాపురం ఎస్ఎఫ్ఐమండల అధ్యక్షులు తిప్పేస్వామి, సిఐటియూ మండల కార్యదర్శి మాబూఖాన్, మడకశిర ఎస్ఎఫ్ఐ నాయకులు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించండి

### ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆర్. జయకుమార్



ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్

అమరాపురం, మార్చి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో యువతను మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలని ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆర్ జయకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు గ్రాడ్యుయేట్ మండల కన్వీనర్ నవీన్‌కుమార్, సీనియర్ టిడిపి నాయకుడు గొల్లమారెన్నపల్లి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జగన్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని తెలిపారు. మండలంలోని ఉద్యోగ, యువత ఆలోచించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మద్దతు పలుకాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం నందు హేమావతి పంచాయతీ అధ్యక్షులు తిప్పన్న, బూత్ కనీ్వనర్ శ్రీనివాస్, యూనిట్ ఇంచార్జ్ గౌడరంగప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రప్ప, రాజు, గంగప్ప, నగేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్

కనగానపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

నేడు (సోమవారం) ప్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అలాగే రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని జడ్పి హై స్కూల్‌లో పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. పుట్టపర్తి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదివారం పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. అన్ని వసతులు అధికారులు ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోవాలని వారిని ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పివి రమణ, రామగిరి సిఐ చిన్న గౌస్, ఎస్సై హనుమంతరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల నిమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### - పోలింగ్ కేంద్రాల 100 మీటర్లకు దూరంగా ఉండాలి ఎస్ఐ నాగస్వామి, తహశీల్దార్ అనంతచారి





ఎస్ఐ నాగస్వామి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహశీల్దార్

రొద్దం, మార్చి 12 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రొద్దం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ నాగస్వామి, తహశీల్దార్ అనంతచారి లు ఆదివారం పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఉండాలని.. ఎన్నికల నియమావళిని ఉల్లఘిస్తే కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఏ పార్టీ నాయకులు కూడా ఓటర్లను పోలింగ్ బూత్ లకు తీసుకురాకూడదన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీయంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

### -పేదలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని వెల్లడి



సీయంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త :

విడపనకల్లు మండలం కడదరబెంచి గ్రామానికి చెందిన అనారోగ్యం బారినపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న అరుడప్పగారి ప్రేమలతకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీయంఆర్ఎఫ్) కింద మంజూరు చేసిన 1,40,000 రూపాయల ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదివారం ఆయన కడదరబెంచి గ్రామంలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులు ఇప్పించాలని బాధితురాలు తనకు విన్నవించగా వారి దరఖాస్తును ప్రభుత్వానికి పంపగా సాయం మంజూరు అయిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు అనేక వ్యాధులకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉచిత చికిత్స అందుబాటులోకి తెచ్చారన్నారు. ఆరోగ్యశ్రీలో లేనటువంటి వ్యాధులకు ప్రైవేటు ఆసుపత్రుల్లో పొందిన చికిత్సకు అయిన ఖర్చును సీయంఆర్ఎఫ్ కింద అందిస్తూ ఆదుకొంటున్నారని అన్నారు. బాధిత కుటుంబం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు మాజీ ఎంపీపీ యం.వి.రమణారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ యం.వి.రమణయాదవ్, నాయకులు రాంబాబు, తిరుపాల్‌యాదవ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కేఆర్‌పీపీ పార్టీలోకి చేరిన మేకల ఈశ్వర్‌రెడ్డి



కేఆర్‌పీపీ పార్టీలోకి చేరుతున్న 18వ వార్డు ప్రజలను ఆహ్వానం పలుకుతున్న పార్టీ బళ్లారి అభ్యర్థి, గాలి జనార్దన్‌రెడ్డి సతీమణి లక్ష్మిఅరుణ

బళ్లారి, మార్చి12, ప్రభాతవార్త ; బళ్లారి నగర విధానసభ క్షేత్రం కళ్యాణ రాజ్య ప్రగతిపక్ష పార్టీ అభ్యర్థి అయిన లక్ష్మి అరుణ సమక్షంలో స్థానిక సామాజిక కార్యకర్తల మేకల ఈశ్వర్‌రెడ్డి తన అనచరగనంతో ఆదివారంనాడు కేఆర్‌పీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బళ్లారిలో అనేక సమస్యలపై పోరాటం జరిపి వాటి పరిష్కారానికి శ్రమించిన యువసేన సోషియల్ యాక్షన్ క్లబ్ సంస్థాపకుడు అయిన మేకల ఈశ్వర్‌రెడ్డికి గుర్తింపు ఉంది. గాలి జనార్దన్‌రెడ్డి స్థాపించిన కళ్యాణరాజ్య ప్రగతిపక్ష పార్టీ పట్ల విశ్వాసంతో తానుకేఆర్‌పీపీలో చేరుతున్నట్లు మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి నగరంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, అనంతరం నగరంలో ఎవరూ చేయలేదని, ఆయన స్థాపించిన రాజకీయ పార్టీ కేఆర్‌పీపీలో చేరి పార్టీ అభ్యర్థి లక్ష్మిఅరుణ గెలుపుకు కృషి చేస్తామని మేకల ఈశ్వర్‌రెడ్డి చెప్పారు. ఇదే సందర్భంలో మాట్లాడిన లక్ష్మిఅరుణ గాలి జనార్దన్‌రెడ్డి ఆశయ సాధన కోసం కేఆర్‌పీపీకి ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు వందలాది మంది మహిళలు, యాక్షన్ క్లబ్‌కు చెందిన మద్దతుదారులు, సభ్యులు ఈ సందర్భంలో కేఆర్‌పీపీ సభ్యత్వం పొందారు.

## వీరసింహారెడ్డి అర్ధ శత దినోత్సవం..... థియేటర్ సిబ్బందికి టిఫిన్ బాక్సుల పంపిణీ

**బళ్లారి, మార్చి12, ప్రభాతవార్త ;** నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి చలనచిత్రం విజయవంతంగా ప్రదర్శించబడుతున్న నేపథ్యంలో చిత్రం 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక రాఘవేంద్ర థియేటర్‌లో థియేటర్ సిబ్బందికి బళ్లారి జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు బసవరాజ్ టిఫిన్ బాక్సుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. థియేటర్ యజమాని నవీన్ చేతులమీదుగా సిబ్బందికి టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంలో కేకు కట్ చేసి విజయోత్సవం ఆచరించారు. నందమూరి బాలకృష్ణ మరిన్ని విజయవంతమైన చిత్రాలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేసిన నవీన్, నందమూరి అభిమానులు బళ్లారి నగరంలో ఎప్పుడూ సామాజికసేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటారని, థియేటర్ సిబ్బందికి నేడు టిఫిన్ బాక్సులు పంపిణీ చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో ఎల్.కాంతారెడ్డి, బుజ్జి, ఓబులేష్, ఎస్‌బిఐ భాస్కర్ తదితర అభిమానులు పాల్గొన్నారు.



బళ్లారి రాఘవేంద్ర థియేటర్ సిబ్బందికి టిఫిన్ బాక్సులు పంపిణీ చేస్తున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు బసవరాజ్, థియేటర్ యజమాని నవీన్‌లు

03ATP12_03ATP12.qxd 12-03-2023 PM 11:37 Page 1



## ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు పోలీసులు



పోలీసులకు సూచనలు ఇస్తున్న దృశ్యం

**అనంతపురం క్రైం, మార్చి 12 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగి నెల్లి ఆదేశాల మేరకు పోలీసులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధు లకు సమాయత్తమయ్యారు. ఆ యా పోలింగ్ కేంద్రాల వద్ద కేటా యించిన విధుల్లో నిమగ్నమ య్యారు. ఇతర ప్రభుత్వ విభా గాలతో కలసి బ్యాలెట్‌బాక్సులు ఆయా పోలి ంగ్‌కేంద్రాలకు చేర్చారు. పోలింగ్ కేంద్రం, పరి సరాలు స్పష్టంగా కనిపించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇది వరకే బ్యారికేడింగ్ సిద్ధం చేశారు. పోలింగ్ రోజు పోలీసులు తమ విధుల్లో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో దిశ నిర్దేశం చేశారు.

## ఉత్సాహంగా కళాశాల ఫేర్వెల్‌పార్టీ

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**



నృత్యం చేస్తున్న విద్యార్థినిలు

మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణమండపంలో ఆదివారం జెసిడిఆర్ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు ఫేర్వెల్ పార్టీని ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. ద్వితీయ సంవత్సరం అభ్యసించే విద్యార్థులను ఉద్దేశించి అధ్యాపకులు ప్రసంగించారు. విద్యార్థి జీతం ఎంతో అమూల్యమైందని భవిష్యత్తుకు ఎంతో శక్తివంతమైనదని, ఈ దశలో మనం అవలంబించే విధానాలే భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేయగలవని పేర్కొన్నారు. అనంతరం సినిమా పాటలకు నృత్యాలు చేస్తూ, అభినయిస్తూ కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం.. సీఎం జగన్ పాలన

***మొదటి పేజీ తరువాయి...***వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగు జాడల్లో ఆయన ఆశయ సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆవిర్భవించిందన్నారు. మహా నేత వైఎస్ఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకుని నేడు ముఖ్యమంత్రి సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జ గన్‌మోహన్‌రెడ్డి గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాల వల్ల భవిష్యత్తులో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని పేర్కొన్నారు. నేడు ప్రజలంతా వైఎస్ఆర్‌సిపి వెంట నడుస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నేతలు ప్రజా మద్దతు లేక కుట్రలు, కుతంత్రాలకు, తెర లేపుతున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ పార్టీకి ఓటు వేయాలం టోందని పిడిఎఫ్ పార్టీ వారు టిడిపికి రెండో ఓటు వేయాలంటున్నారని, ఎవరు ఎవరికి వేయాలో తెలియని పరిస్థితుల్లో ఆయా పార్టీల శ్రేణులు ఉన్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలను గమనించి పట్టభద్రులు, ఉపాధ్యాయులు, మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థులకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నోటుకు ఓటా..మనసుకు చోటా..!




***మొదటి పేజీ తరువాయి...***ఎమ్మెల్సీ ఓటర్లుండగా పట్టభద్రులకు ఓ మండల నాయకుడు పంపిణీ చేపట్టగా..ఉపాధ్యాయ ఓటర్లకు ఆయా పాఠశాలల పెద్దలకు అప్పగించినట్లు సమాచారం. పట్టభద్రుల ఓటర్లకు రూ. వెయ్యి చొప్పున పంపిణీ చేపట్టిన నాయకున్ని ఆ పార్టీ తరపున ప్రచారం నిర్వహించిన కొందరు కార్యకర్తలు తమ కష్టానికి ఫలితమేంటని నిలదీయడం గమనార్హం. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓ చోటా నాయకుడు తమ పార్టీ తరపున పట్టభద్రుల ఓటర్లకు రూ. 2 వేలు పంచుతున్నట్లు అధికార పార్టీ నాయకులను నమ్మించడానికి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సందేశాలను ట్రోల్ చేయించడం, దాన్ని నమ్మిన అధికార పార్టీ నాయకుడు తమ పార్టీ పెద్దలతో వారు రూ. 2 వేలు పంచుతున్నారు..మనం రూ. 3 వేలు పంచాల్సిందేనని పట్టుపట్టడం చర్చనీయాంశంగా మారింది. ప్రత్యర్థి పార్టీ నాయకుడు చేసిన ప్రచారం ఒట్టిదేనని, తమతో ఎక్కువ ఖర్చు పెట్టించేందుకే ఇలా చేశారని తెలుసుకొని రూ. వెయ్యితో సరిపెట్టారు. తాడిపత్రిలో నోట్ల పంపిణీపై జరుగుతున్న రచ్చ జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తోంది.

## ఓటర్లకు ట్రాఫిక్ వెసులుబాటు

**కదిరి టౌన్, మార్చి 12 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికలు నేపథ్యంలో సోమవారం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు తిరునాళ్ల (నరసింహస్వామి తేరు)ను దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తారని కదిరి తహశీల్దారు నటరాజురావు, ఆర్ఐ మున్వర్ బాషాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు భక్తుల రద్దీతో ఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు. అందుకు మూర్తి పల్లి సమీపంలోని స్మశాన వాటిక గుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేందుకు అవకాశాన్ని కల్పించామని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వం సిద్ధం

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**



బందోబస్తుకు తరలివచ్చిన పోలింగ్, పోలీసు సిబ్బంది

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహశీల్దార్ అలెగ్జాండర్ తెలిపారు. ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు వేర్వేరు పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు, ఈ ఎన్నికలకు బందోబస్తుగా ఒక సిఐ, ఒక ఎస్ఐ, ఇద్దరు ఎఎస్ఐలు, ముగ్గురు కానిస్టేబుళ్లు, 15 మంది కానిస్టేబుళ్ల తమ విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు 48, పట్టభద్రులు 1079 మంది మండల వ్యాప్తంగా తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందన్నారు. అర్హులైన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలియచేశారు.

## నేడు నాగత్రయ విగ్రహప్రతిష్ఠ

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని సంత మార్కెట్ వద్ద చిన్నతోట అశ్వర్థ నారాయణస్వామి కట్ట వద్ద సోమవారం నాగత్రయ శ్రీమహాగణపతి, శ్రీఆంజనేయస్వామి, శ్రీసుబ్రమణ్యస్వామి విగ్రహప్రతిష్ఠ తొమ్మండ్రు వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తొమ్మండ్రు నరసింహయ్యశెట్టి కుమారులు మద్దిలేటిశెట్టి కుమారులు పుల్లయ్యశెట్టి కుమారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. భక్తులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

విగ్రహాలకు పూజలు చేస్తున్న దృశ్యం

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**



వృద్ధునికి భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం యాడికి గ్రామానికి చెందిన షేక్‌ఫకృబి తన అవ్వ షేక్‌దౌలమ్మ 5వ వర్ధంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమంతో పాటు మిఠాయిలు పంపిణీ చేసినట్లు నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫకృబి కుటుంబసభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన జెడ్‌పిటిసి

**యల్లనూరు, మార్చి 12 ప్రభాతవార్త**



మండలంలోని కోట వీధికి చెందిన కేశవ మూర్తి నూతన గృహ ప్రవేశానికి ఆదివారం జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంబడి వైకాపా నాయకులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు స్వగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైసిపి పార్టీ 13వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసిలు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డు మెంబర్లు గుంత తిరుపతి, బాలపెద్దయ్య, మేకల రామచంద్ర, పామిశెట్టి నాగరాజు, చిట్టెంరెడ్డి బాలరెడ్డి, చంద్రమౌళి, పొంతల కిట్టయ్య, స్టోర్ రాము, కంబగిరి, శశిధర్, దూద్‌వలి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నగానపల్లి పంచాయతీ ఆకులవారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి కుమారుని వివాహం ఆదివారం బాగేపల్లి ఎస్ఎల్‌వి కళ్యాణమండపంలో జరుగుతున్న నేపథ్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, కన్వీనర్ మెడికల్‌స్టోర్ సూరిరెడ్డి, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, డాక్టర్ నాగేంద్రకుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, సర్పంచు శ్రీధర్‌రెడ్డి, నాగరాజు, జయప్ప, రాజారెడ్డి, హనుమంతరెడ్డి, హరినాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మండల ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



వైకాపా ఆవిర్భావ సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

వైసీపీ 13 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, వైఎస్ జగన్ అభి మాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐఎం మోహన్‌రెడ్డి ఈ సంద ర్భంగా ఎల్ ఎం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ రాజకీయాల్లోకి రావాలని మొట్టమొదటి సారిగా వైఎస్ జగన్ అభిమాన సం ఘం ఆధ్వర యంలో భారీ బహిరంగ సభతో పాటు భారీ ర్యాలీ నిర్వహించి పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ జిల్లాతోపాటు ఉమ్మడి ఏపి వ్యాప్తంగా అనేక మైనటువంటి ర్యాలీలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టడం మాకే దక్కిందన్నారు. వైఎస్ఆర్‌సిపి జెండా ఏ రోజు రెపరె పలాడుతున్న జెండా ఎల్ ఎం మోహన్‌రెడ్డి రూపొందించినదే అని తెలియజేయుటకు గర్వపడుతున్నామన్నారు.

## లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు

అనంతపురం క్రైం,

మార్చి 12 ప్రభాతవార్త



జిల్లాలో సోమవారం జరుగనున్న ఎమ్మెల్సీ పోలింగ్ నేపథ్యంలో ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు స్థానిక త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, టూ టౌన్ సిఐ శివరాముడుల ఆధ్వర్యంలో పోలీసులు వేర్వేరుగా ఆదివారం లాడ్జీలకలు క్షుణ్ణంగా తనికీ చేశారు. బస చేసిన వారి పూర్తి ఆధారాలపై ఆరా తీసి అనుమానితులను లోతుగా చెక్ చేశారు.



లాడ్జీలలో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యాలు

## జనసేన ఆవిర్భావ సభకు తరలి రండి

**- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్**

అనంతపురం అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త



పత్తి చంద్రశేఖర్

మచిలీపట్నం వేదికగా ఈ నెల 14న నిర్వహించ తలపెట్టిన జనసేన ఆవిర్భావ సభకు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచిచ జయప్ర దం చేయాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శిపత్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మచిలీప ట్నం సభ ద్వారా జనసేన నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయనున్నారు అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఏ విధంగా ముందుకెళ్లాలో ఈ సభ మార్గదర్శకం కానుందని, ప్రతి ఒక్కరు మచిలీ పట్నం సభకు హాజరు కావాలనిపత్తి చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## వృధాగా పోతున్న త్రాగునీరు

**నంబులపూలకుంట, మార్చి 12, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మాలపల్లి మెట్ట వద్ద ఉదయం త్రాగునీరు వృధాగా పోతూ వంక లాగా ప్రవహిస్తున్నాయి. త్రాగునీరు ఇప్పుడే ఇలా వృధాగా పోతే వచ్చే వేసవిలో త్రాగునీటి మరింతగా కష్టంగా తయారవుతుంది. అధికారులు మాత్రం త్రాగునీరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇంకనైనా సంబంధిత అధికారులు మండలంలో పలు వీధుల్లో వృధాగా పోతున్న త్రాగునీటిని అరికట్టకపోతే వచ్చే వేసవిలో త్రాగునీరు కష్టంగా తయారవుతుందని మండల ప్రజలు తెలపుతున్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించిన తహశీల్దార్, ఎస్సై



ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న తహశీల్దార్, ఎస్సై

**ఓబుళదేవరచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**

శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను ఆదివారం తహశీల్దార్ శ్రీధర్, ఎస్సై గోపిలు పర్యవేక్షించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో నేడు (సోమవారం) మండల వ్యాప్తంగా 1025 మంది పట్టభద్రులు, 50 ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ఓటరు మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందన్నారు. ఎలక్షన్ కమీషన్ సూచించిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై గోపి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు**



పోలింగ్ బూతును పరిశీలిస్తున్న అధికారులు

**నల్లచెరువు, మార్చి 12, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నల్లచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ ఆర్ఐ అశోక్ చక్రవర్తి, విఆర్ఓ అర్బాజ్, అధికారులు 2పోలింగ్ కేంద్రాలతో పాటు అన్ని ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. తనకల్లు ఎస్సై రాంభూపాల్ ఎన్నికల ఏర్పాట్లను చేశారు. మండల వ్యాప్తంగా 742 పట్టభద్రులు, 32 మంది ఉపాధ్యాయులు పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులకు ఇచ్చే పెన్నుతో ఓటు వేయాలని ఎన్నికల అధికారి హనుమంత శెట్టి, నాగరాజులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో జవాను మృతి



మృతుడు సోమశేఖర్‌రెడ్డి(ఫైల్ ఫోటో)

**ఓబుళదేవరచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**

మండల పరిధిలోని జర్రికుంటపల్లి రామ్‌శెట్టి డాబా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేమారెడ్డిపల్లికి చెందిన సోమశేఖర్‌రెడ్డి(35) అనే బిఎస్ఎఫ్ జవాను మృతి చెందాడు. స్వగ్రామం నుంచి ద్విచక్రవాహనంలో మండల కేంద్రానికి వెళుతుండగా డాబా వద్ద ఆటో ఢీ కొనడంతో సోమశేఖర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తనకల్లు మండలం మండ్లిపల్లికి చెందిన జవాను కుటుంబం ఇటీవల వేమారెడ్డిపల్లిలో ఒ గృహం నిర్మించుకుని కాపురం ఉంటున్నారు. వేమారెడ్డిపల్లిలో నేడు(సోమవారం) ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియులు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు కదరి ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు.

## మోసపూరిత ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

***మొదటి పేజీ తరువాయి...***గుణపాఠం చెప్పేందుకు తెలుగుదేశంతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా మన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి డబ్బుతో ఓట్లనుకొని విజయం సాధించాలని చూస్తున్నారని ఆరోపించారు. తిరుపతిలోనే 17 వేల దొంగ ఓట్లు ఉన్నాయని రాష్ట్రం మొత్తం అన్ని ప్రాంతాల్లోనూ దొంగ ఓట్లపై దొంగ దారిలో ఆధారపడి విజయం సాధించాలని వైకాపా చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. విద్యా వంతులు మేధావులు ఇలాంటి అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ఇది సరైన సమయమని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుతో వైకాపాకి గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. బికె.పార్థసారధి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస, దురాగ్రమర్గ పాలన కొనసాగుతోందని దానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. మేధావులు, విద్యావంతులు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు రాంగోపాల్‌రెడ్డికి (1), రెండవ ప్రాధాన్యత ఓటు పోతుల నాగరాజుకు (27) వేసి గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు ఉద్యోగాల పేరుతో జాబ్ క్యాలెండర్‌రు అని మోసం చేశారని, తెలుగుదేశం పార్టీ హయాంలో వచ్చిన కంపెనీలు జగన్ దెబ్బకు పారిపోయాయని ఆయన విమర్శించారు. ఈ మెసపూరిత ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పేందుకు మేధావులు, విద్యా వంతులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు తేదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా S.HAJEE VALLI, S/o S.HAJRATH SAHEB, H.No.:2/45, RAYALACHERUVVU, YADIKI, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : S.HAJEEVALLI
SY NO: 423, Total: 102 Cents
The property is situates in TADIPATRI(V) with the following particulars.
DOC NO: 1143/2014
East: 30 Feet Road, South: Railway Feeder Road, North: Property of Lodugu reddy, West : Property of Eenadu Prasad.

C.RAMESHNATH REDDY (Advocate), TADIPATRI

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా E.SUBHADRA, W/o E.PRASAD, H.No.:7/6, MIDUTHURU, PEDDAVADUGURU(M), ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : E.SUBHADRA
SY NO: 251-A1, Total: 3 Cents
The property is situates in MIDATHURU(V) with the following particulars.
DOC NO: 490/2009
East: Executants remaining land in the same Sy.No. South: Main Road, North: Yakkalur Chowdamma Property, West :

C.RAMESHNATH REDDY (Advocate), TADIPATRI

## హనుమద్‌వాహనంపై విహరించిన శ్రీలక్ష్మీవేంకటరమణుడు



హనుమద్‌వాహనంపై శ్రీవేంకటరమణస్వామి

**యల్లనూరు, మార్చి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారు హనుమద్‌వాహనంపై విహరించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సా ్వమివారికి అభిషేకాలు, అర్చనలు, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొట్టేకాసుల సంజమ్మ జ్ఞాపకార్థం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి హనుమద్‌వాహనంపై వుంచి మెయిన్‌బజార్, పాతపేట, కోటవీధిలో అంగరంగవైభంగా మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

